నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శనివారం 16 డిసెంబర్ 2023 | SATURDAY, DECEMBER 16, 2023 | WARANGAL HANUMAKONDA | పేజీలు PAGES : 8





కూరగాయల సాగులో సరికొత్త విధానం | బీర, సోర, కాకరకాయ సాగులో అమలు

# అంటుకట్టు.. లాభాలు పట్టు

వ్యవసాయంలో అధిక దిగుబడుల కోసం రైతులు సరికొత్త విధానాలను అవలంబిస్తున్నారు. ముఖ్యంగా కూరగాయల సాగులో అంటుకట్టే విధానాన్ని పాటిస్తూ మంచి లాభాలు పొందేందుకు 'కృషి' చేస్తున్నారు. బీర, సోర, కాకర వంటి తీగ జాతి పంటల సాగులో ఈ పద్ధతిని అమలు చేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడులు సాధించడంలో పోటీ పడుతున్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన రైతు బొమ్మినేని రామకృష్ణారెడ్డి కాయగూరల సాగులో వినూత్న పద్ధతులు అవలంబిస్తూ అనూహ్య దిగుబడులు పొందుతూ ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. - వరంగల్, నవంబర్ 15 (నమస్తేతెలంగాణ)

మధ్య పేజీలో

- ఎకరానికి 25 నుంచి 30 టన్నుల బీరకాయల దిగుబడి
- ధర కలిసొస్తే ఎకరం పంటతో రూ.15లక్షల ఆదాయం
- ఎలుకుర్తి హవేలిలో ఆదర్శంగా నిలుస్తున్న రైతు రామకృష్ణారెడ్డి
- ప్రస్తుతం 12 ఎకరాల్లో బీర సాగుతో స్ఫూర్తి

## ప్రభుత్వ విప్‌గా రామచంద్రునాయక్



8

- రాష్ట్ర సర్కారు ఉత్తర్వులు జారీ
- ఉమ్మడి జిల్లాలో మరో ఎమ్మెల్యేకు పదవి
- హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## మహా జాతరకు రూ. 75కోట్ల విడుదల

- తాగునీరు, పారిశుధ్యానికి రూ.14.74కోట్లు
- భక్తుల భద్రత కోసం పోలీస్ శాఖకు రూ.10.50కోట్లు
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన ప్రతిపాదనలకు ఆమోదం
- శాఖల వారీగా నిధుల విడుదల
- మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు

8



## ఐదు జిల్లాలకు అడిషనల్ కలెక్టర్లు..

- ములుగుకు శ్రీజ, హనుమకొండకు రాధిక గుప్తా, జనగామకు పర్మార్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్, మహబూబాబాద్‌కు వత్సల్, భూపాలపల్లికి కదిరావన్
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

2

## తుఫాన్‌తో పంట నష్టపోయానని..

2



రైతు పుల్లయ్య (ఫైల్)

- అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపంతో గడ్డి మందు తాగిన రైతు
- చికిత్స పొందుతూ మృతి

## విధుల్లో చేరిన ఎన్పీడీసీఎల్ సీఎండీ

- నక్కలగుట్టలోని కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ
- వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి
- సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలి
- ఉద్యోగులకు నూతన సీఎండీ వరుణ్‌రెడ్డి పిలుపు

8



బాధ్యతలు స్వీకరిస్తున్న సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

- వాహనదారులారా.. పొగమంచుతో జరపైలం
- ఆరోగ్యం పట్ల జాగ్రత్త తప్పనిసరి
- ఆస్తమా, దీర్ఘకాల రోగులపై తీవ్ర ప్రభావం
- ముందుజాగ్రత్తలతో ఉపశమనం



- మధ్య పేజీలో

# వణికిస్తున్న చలి

అంతకంతకూ పడిపోతున్న ఉష్ణోగ్రతలు

చలి తీవ్రత పెరుగుతూ ప్రజలను గజగజ వణికిస్తున్నది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోతుండడంతో ఇటు ఆరోగ్యంపై ప్రభావం పడుతున్నది. గత పది రోజులుగా చలిగాలుల ప్రభావం ఎక్కువ కావడంతో ఇటు పల్లె, పట్టణ ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకొని వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులతో పాటు ఆస్తమా, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఇబ్బందులు తప్పడం లేదు. ఈ సీజన్‌లో వచ్చే జ్వరం, జలుబు, దగ్గుతో, ఇతర ఫ్లూల కారణంగా దవాఖానల చుట్టూ తిరుగాల్సి వస్తున్నది. ఈక్రమంలో ముందుజాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

- జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 15(నమస్తే తెలంగాణ)